# దూతీ చాతుర్యం

ప్రాచీన గాథాలహరి

౧

చతురిక ఉజ్జయినీ నగర నర్తకి తరళిక భవన ప్రాంగణంలో అడుగు పెట్టిందో లేదో అప్పుడే తరళిక ఆమెను తన శయ్యాగారంలోనికి తోడుకుపోయి అతి రహస్యంగా అడిగింది:

"చతురికా! నీవు వెళ్ళిన పని ఏమైనట్టే! కాయా? పండా?"

"కాయా కాదు! పండూ కాదు!" అని చతురిక అలవోకగా ఒక చిరునవ్వు నవ్వి, కొంచెం ఒయ్యారంగా తల వంచింది.

చెలికత్తె చతురికపై పాక నిమిషంవరకు నిదానించి చూచింది తరళిక:

"అయితే మరింక ఏమైనట్లు?"

"ఇంకా బాగా పక్వానికి రావడం లేదు!"

"కారణం!"

"ఏమోనమ్మా మరి! చేజేతులా చేసుకుని కారణం అంటే నేనేమని చెప్పేది?"

"ఇంతేనా మరి నీ చాతుర్యం?"

చతురిక ముఖంలో కొంచెం లజ్జారక్తిమ పొడచూపింది:

"కిట్టని వాళ్ళేవళ్ళేమి చెప్పారో! బొత్తిగా నీ మాట చెవికెక్కనియ్యడం లేదాయన!"

తరళిక అరచేతిపై చెక్కిలి ఆన్చి కొంచెం ఆలోచనలో పడింది పిమ్మట ఒక వేడి నిట్టూర్పామె పెదవి దాటింది:

"ఇంతకీ నేనేమి అపచారం చేశానని?"

"ఏమో ధనగుప్తుని వ్యవహారమేమైనా ఆయనదాకా పొక్కిందేమో!"

"ఎవరికి పట్టిందే! పని గట్టుకుని ఇదంతా ఆయన చెవిలో నూరియ్యడానికి?"

తరళిక మళ్ళీ చతురిక కేసి బాగా పరిశీలనగా నిదానించి చూచింది

చతురిక సోగ కనురెప్పలు నెమ్మదిగా వాలిపోయాయి

కొంతసేపటి దాకా ఆమె మరి సమాధానమేమీ చెప్పలేదు చిట్టచివరి కిలాగంది:

"ఈ వ్యవహారం అంతా ఊరూ వాడా గుప్పుమన్నప్పుడు—ఎవరేమి చెప్పినా నేనింత బేలనైపోయిన తరవాత—ఇంకొకరి ననవలసిన పనిమాత్రం ఏమి ఉందిలే!" అని తరళిక ఉసూరుమని ఒక పెద్దనిట్టూర్పు విడిచిపెట్టింది గద్గదికభారంవల్ల మరి మాటాడలేకపోయింది

చతురిక ఎడమకన్ను కొంచెం కుంచించి తదేక దృష్టితో ఆమె వేపు చూచి, ఒక చిన్న చిరునవ్వు నవ్వింది:

"సరేగాని నిన్నొక చిన్న ప్రశ్న అడగనా?"

"ఏమిటే! ఆ చిన్నారి చిట్టి ప్రశ్న?"

"మొన్న ధనగుప్తులిక్కడికి విచ్చేసినప్పుడాయన యెడల ఏంతైనా ఆప్యాయత కనబరిచావు గదా! మరి ఇప్పుడీ నాగవర్మ కోసమని ఇంతగా వేంపరలాడి పోతున్నావే?"

పి. గణపతిశాస్త్రి

"చెప్పవచ్చును! ఇందులో పెద్ద విడ్డూరం ఏమి ఉంది!"

"పోనీ కిట్టనివాళ్ళేవళ్ళో ఏదో చెప్పారే అనుకో! అంతమాత్రానికే నామీద ఇంతటి అలక వహించాలా? నా మనసాయన ఎరగరా?"

"బాగా ఉంది నీ వరస! పురుష పుంగవుల తీరే అంత! నీవు మాత్రం తక్కువ తిన్నావా? ఎంత చెప్పినా నా మాట చెవిని పెట్టావూ? రాక రాక గడప తొక్కితే నసేమిరా! అని మూతి ముక్కు బిగించుకుని కూర్చున్నావాయిరి!"

"నీవు కూడా తప్పిదం అంతా నాదేనని అంటున్నావన్నమాట! పోనీ ఆయన ఉజ్జయినీ నగరానికి విచ్చేసి ఇన్నాళ్ళయింది గదా! ఇన్నాళ్ళనించీ ఒక్కసారి మన గుమ్మంకేసి తొంగి చూస్తే కాళ్ళేమైనా గాని కాయలు కాచిపోతాయా? ఇంతకీ

"అయితే?"

"ఇంతకీ నీ హృదయం చూరగొన్నవారి ఇద్దరిలోను ఎవరా అని!"

ఆ ప్రశ్నవిని తరళిక ఒక్క నవ్వు నవ్వింది:

"పోనీ నీవు నాగవర్మ ధనగుప్తుల నిద్దరినీ చూచావు గదా! ఆ ఇద్దరిలోను నీకెవరు నదురుగా ఉన్నారే!"

"మధ్యన నాకు నచ్చడానికీ దీనికీ సంబంధ మేమిటే?"

"ఊరికే మాట వరసకు అడుగుతున్నాను! మరేమీ భయంలేదులే! చెప్పు"

చతురిక కొంచెం తటపటాయించింది.

"ధనగుప్తుడు!"

"ఉత్తది! ఊరికే అంటున్నావు నిజం చెప్పు!"

"నిజమే!"

"నాకు తెలియదనుకొన్నావా! నీ మనసులోమాట! నిజం చెప్పు! భయంలేదులే!"

"నీ వూహించినది నిజమేనమ్మా! నాగవర్మే!"

"మరి నీకే అలాగనిపించినప్పుడిక వేరేనన్నడగనేల?"

చతురిక మళ్లీ అడిగింది:

"ఈ నాగవర్మతో నీకీ చెలిమి ఎన్నాళ్లనించి?"


"అబ్బో! అది చాలా కాలంనాటిమాట! కొత్తగా గజ్జకట్టి మహాకాళీ దేవాలయ మంటపంలో నృత్యం చేసినప్పటిమాట!"

"అయితే చిన్ననాటి కన్నెవలపన్నమాట!"

ఈ మాటలని చతురిక తరళిక ముఖంవైపు కొంచెం కొంటెగా చూచింది తరళిక అరుణాధరంపై ఒక మందహాసం మెరిసింది ఆ మెరుపు చతురికకొక అమర పారిజాతమునుకలా స్ఫురించింది! తరళిక ఆనంద పారవశ్యంచూచి చతురిక కొంటెగా ఒకనవ్వు నవ్వింది:

"చాల్చాలులే! నీ కొంటె వేషాలు! నీకింకా బొత్తిగా చిన్నతనం వదలలేదు!" రుసరుస లాడుతూ కసిరికొట్టింది తరళిక

"సరే గాని! పిరిరా మోకా లొడ్డి



సముద్రస్నానం

ఫొటో: నిప్పాణిగిరిధర్.

నట్టుగా ఆ వేళ ఆయన విచ్చేసినప్పుడంత భీష్మించుకుని కూర్చున్నావెందుకే?"

"అందుకనేగా! ఇప్పుడు నిన్నింతగా కాళ్ళావేళ్ళాపడి బతిమాలుకొంటున్నది!"

"ఆ వేళ నీ కోపధోరణిచూచి ధనుప్తుని విశ్వాస్యం మీద మమకారం కొద్దీ నాగవర్మకి 'జీవిడీమన్నా' చేయిస్తున్నావనే అనుకొన్నాను సుమా! సరేలే! గతి జల సేతుబంధనంవల్ల ప్రయోజనమేమిటిలే!"

అని చతురిక ఒక నిట్టూర్పు విడిచింది.

"చతురికా! వెంటనే ఇక్కడున్నట్టుగా వెళ్ళి మళ్ళీ ఎలాగైనా నాగవర్మనొక్కమారిక్కడికి తోడుకు రాగలవా?"

"సరేలే! అలాగేలే! నీవింతగా పదే పదే ప్రాధేయపడాలా?"

"వెళ్ళి ఆయనతో ఏమని విన్నవిస్తావే!"

చతురిక వ్యంగ్యంగా ఒక్క నవ్వు నవ్వింది:

"మానినీమానసచోరా! మీ కోసం కుసుమ శయ్యపై వేచి వేచి వేసారిన ప్రాణాధిక రాధిక ప్రాణాలిక ఒక్క క్షణమైనా నిలవవనీ, నిలుచున్న పళంగా విచ్చేయవలసిందనీ విన్నవిస్తాను."

"చాల్లే నీ కవిత్వం! ఇలా గన్నావంటే వ్యవహారం అంతా మళ్ళీ మొదటికి వస్తుంది"

"ఏం!"

"అంత పేరెన్నికన్న వారవనితను గదా! ఇంతగా తొందరపడినట్టు తెలిస్తే నేనిక నలుసుకన్నా అలుసై పోనులే!"

"ఆయన అంత బింకంగా ఉన్నప్పుడు మనంకూడా బిగువులు పోతే ఎలాగ!"

"నేనుమాత్రం అంత బిగువులో పొమ్మన్నానా? కొంత బెట్టు సరిచెయ్యమన్నాను గాని."

"అయితే మరి ఏమని చెప్పను?"

"ఆయన వేణుగానం అంటే చెవి కోసుకుంటారు. వేణుగానంలో విశేషపరిశ్రమ చేశావనీ, అది వినడానికొక్కసారి విచ్చేయమన్నాననీ చెప్పు! తెలిసిందా?"

"అందుకోసమా! అంతగా మురళీ సాధన చేస్తున్నావీమధ్యన!? సరేగాని ఈ సంగతి ధనుప్తుని చెవిని పడితే?"

"ఏం పడితే?" నిష్ఠూరంగా అడిగింది తరళిక

"మళ్ళీ మనగడపతొక్కుతారా ఆయన?"

"పోతే పోనీ!"

"నీకేం! నీవు మహారాజులా బాగానే ఉంటావు! అమ్మగారికిది తెలిస్తే మధ్యన నా ప్రాణాలెగిరి పోతాయి! నేను పోను బాబూ!"

"నీ ప్రాణాలకు నా ప్రాణాలడ్డు వేస్తానులేవే! ఎవరికీ తెలియనివ్వనులే! నా బంగారు తల్లివి కాదూ! ఒక్కసారి వెళ్ళవే అమ్మా!"

చతురిక కాలిబొటనవ్రేలితో నేల పై రాస్తూ తల వంచుకుని అలాగే నిలుచుండిపోయింది అంతేగాని మరి అక్కడినుంచి కదలలేదు.

తరళిక తన చిటికెన వేలి చిన్ని రత్నాంగుళీయకం తీసి ఆమె చిటికెన వ్రేలి కలంకరించింది:

# ★ దూతీచాతుర్యం ★

"నాగవర్మ నీకు కనక నీవు వెంటనే తోడుకువస్తే నీపాదాలకు బంగారుమువ్వల మాణిక్య మంజీరాలు బహూకరిస్తాను! చూసుకో మరి!"

"చతురిక ఒక్క నవ్వు నవ్వింది:

"నన్నే ఇంతగా ఎత్తివేస్తున్నావే! దేవుడు మేలుచేసి నాగవర్మ వచ్చేయడమే జరిగితే ఇక ఆయన నెంతగా పూవుల్లో పెట్టి పూజచేస్తావో అని విస్తుపోతున్నాను."

"ఈ ఛలోక్తుల కేమిగాని తొందరగా తెములవే! అప్పుడే బాగా చీకటిపడింది."

వెంటనే చతురిక లోపలికి వెళ్లి సరిగంచు నీలిచీర ధరించి, మెడలో ముప్పేట ముత్యాలహారాలు, పాపటపై చంద్రవంక, కర్ణాలకు సువర్ణతాటంకాలు, మెలనూలు పాదమంజీరాలు మొదలైన నగలెన్నో అలంకరించుకొన్నది. ముంగురులపై సరిగంచు మేలిముసుగు సరిదిద్దుకొని చిటికెనవేలిపై మెరిసే ముద్దుటుంగరం చూచి మురిసిపోయింది. నాగవర్మ భవనానికి బయలుదేరబోయేముందొకమారు తరళిక యెదురుగా వచ్చి నిలబడింది. ఆమె పాదనూపురాల సవ్వడి విని తరళిక అదిరిపడింది. చతురిక హేళగా ఆమె కేసి చూసి—

"పోయిరానా మరి!" అని అడిగింది.


వెలువడింది

యుగంధర్ పరిశోధన

'అయిదుగురు అనుమానితులు'

రచన. కొమ్మూరి సాంబశివరావు.

నూరు పేజీలు : త్రివర్ణ ముఖచిత్రం :

వెల 0-8-0

జులై మొదటివారంలో తయారవుతుంది.

చావుకేక

రచన : కొమ్మూరి సాంబశివరావు

మరొక యుగంధర్ కొత్త పరిశోధనా

నవల వెల 0-8-0.

కొమ్మూరి సాంబశివరావు రచనలు

'లక్షాధికారి హత్య' 0-8-0

'మోటారుకారులో శవం' 0-8-0

కాపీలు తయారుగా వున్నాయి.

నెలనెలా ఒక డిటెక్టివ్ నవల వెలువడుతుంది. ఏజన్సీలు లేనిచోట్ల సోల్ ఏజన్సీలు ఏర్పడుతాయి. ఏజన్సీ షరతులకు వ్రాయండి, వి. పి. పి. లు పంపబడవు. విడికాపీ పోస్టేజితో 0-8-0.

ఆధునిక గ్రంథమాల,

82, హాబిబుల్లా రోడ్, మద్రాసు-17.


"అయ్యో, ఇంకా బయలుదేరనే లేదా? ఇంతలో వెళ్లి ఇంతలో తిరిగి వచ్చేదానికి అభిసారికా వేషం రభస అంతా ఎందుకే!"

"అంటేనా నీవు గ్రహించింది!"

"అంటే?"

"మాడగానే కొంచెం కంటికింపుగా కనిపిస్తే ఆపైన మనం చెప్పేమాట బాగా రక్తికడుతుందని—"

"ఓహో అలాగా!" అని ఆమె కేసి అలాగే విస్తుపోయి చూచింది తరళిక. కొంచెంసేపూరుకొని—

"పాలముంచినా నీటముంచినా మరి నిన్నే నమ్ముకొన్నానని విన్నవించవే!" అన్నది.

"ఇప్పటికేగా అన్నావు వేలతనం కూడదని! ఇంతలోనే ఇంత మరుపా!" అని చతురిక ఒక్క నవ్వు నవ్వి మెరుపులా అక్కడినించి వెళ్లిపోయింది. తరళిక కనిపించనంత వరకు ఆమెవైపే చూస్తూ నెమ్మదిగా ఒక నిట్టూర్పు విడిచింది.

## ౨

ఉజ్జయినిలో శిప్రానదీతీర రాజవీథిలో చిట్టచివరి ప్రాసాదం ఆనాటి సంజెచీకటిలో నల్లని ముసుగుతో నిలిచిన రమణీయాభిసారికలా మెరిసింది. నాగవర్మ, ఉజ్జయినికి వచ్చేసినప్పుడు సామాన్యంగా దానిలోనే విడిది చేస్తూంటాడు. అతని మేనమామ చంద్రకుప్త విక్రమాదిత్యచక్రవర్తి కొలువులో అశ్వికసైన్యాధ్యక్షుడు. నాగవర్మ తాత తండ్రులు, విదర్భరాజ బంధువులు. పద్మపురంలో ఇంత కలిగినవారని పేరు ప్రఖ్యాతులు గడించినవారు చిన్నతనంనించీ నాగవర్మ శస్త్రవిద్యాభ్యాసము, శాస్త్రాభ్యాసము, సంగీతాభ్యాసము ఉజ్జయినీ నగరంలోనే జరిగాయి. అయినా సంవత్సరంలో చాలా భాగం అతడు పద్మపురంలోనే గడిపివేస్తూంటాడు ఈమారు ఉజ్జయినికి వచ్చిన తరవాత ఎందుచేతనో అతనికింకా పద్మపురానికి మరలిపోవాలనే సంకల్పం కలగలేదు.

అది ప్రత్యేకంగా అతని విడిదికోసం ఏర్పాటుచేయించిన ప్రాసాదం. పరిమిత పరివారం సందడి విడిచివేస్తే ప్రాసాదం అంతా కేవలం నిరిక్తంగానే కనిపిస్తుంది.

నాటి సాయంకాలం నాగవర్మకేమీ తోచలేదు ఆ పరిసరమే కాక అతనికి హృదయం కూడా శూన్యంగా కనిపించింది. ఏదో కాలయాపనంకోసమని మురళీగానం ప్రారంభించాడు. సమీపంలో ప్రవహించే శిప్రానదిలో కృత్తికా తారక తారహారంలా తళతళ్లాడింది. ఉజ్జయినీ నగరవీథులలో విలాసపురుషులు, పూలమాలికలకోసం పుష్పలావికలతో ఉబుసుపోని బేరసారాలింకా సాగిస్తూనే ఉన్నారు.

నాగవర్మ రాజవీథుల దీపకాంతులలో వారి ముఖాలొకమారు పరిశీలించి విడివిడివన ట్లొక నిట్టూర్పు విడిచిపెట్టి తిరిగి మురళీగానం ప్రారంభించాడు. గానం కొంత సేపటివరకు ప్రశాంతంగా సాగిపోయింది.

అంతలో అతనికి ప్రాసాద ద్వార పార్శ్వంలో ఎవరో ఒక సుందరి ఒయ్యారంగా నిలబడి తన గాన మాధుర్యం ఆలకిస్తున్నట్టు స్ఫురించింది. పక్కకు తిరిగి చూచాడు. అంతలోనే చతురిక ఎదురుగా వచ్చి నిలబడింది.

"ఎవరది! చతురికా!"

"అవును! నేనే! మీ వేణుగాన గోష్ఠికి కొంచెం విఘాతం కలిగించి వచ్చానే!"

అని చతురిక లజ్జారుణ కపోలాలతో ప్రత్యుత్తరం ఇచ్చింది.

"లేదు! లేదు! సాక్షాత్తు నాగకన్యక ఎవరైనా నాకోసం వచ్చిందేమో అనుకున్నానులే!" అన్నాడు నాగవర్మ ఆమె మనోజ్ఞవేషం చూడగానే అతనిలో శూన్యభావం అంతా ఒక్కమారుగా పటాపంచలైపోయింది.

చతురిక అతని కెదురుగా ఒక సుఖాసనంపై కూర్చున్నది. నాగవర్మ దీపకాంతిలో ఆమె ముఖభంగిమ అంతా ఒకమారలవోకగా పరిశీలించాడు.

చిక్కని శ్యామలవర్ణం. విశాల విస్ఫారిత నేత్రాలు తీక్ష్ణ ప్రభలతో తళతళ మెరిసే చిరునవ్వులు. గాలికి కదలాడే తీగలో స్ఫురించే సుకుమార దేహవల్లిక. అతని నిశిత వీక్షణాలు చూచి చతురిక సిగ్గుపడి అతనివైపోరచూపులు చూచింది:

"నాగకన్యక కేమిగాని నా చిన్న మనవి కొంచెం చిత్తగించాలి!"

"దేవరవారి ఆజ్ఞ ఏమని!" అన్నాడు నాగవర్మ అతి వినయంగా దోసిలి ఒగ్గి.

అతని కొంటెతనానికి చతురిక మళ్లీ నల్లమాలిన సిగుతో ముంచుకుపోయింది. తరవాత ఒక నిమిషం ఆగి నెమ్మదిగా సమాధానం ఇచ్చింది:

"నానీ పరిహాసానికైనా అంత మాట అన్నారు! అదే పదివేలు!"

"పరిహాసం కాదు! నిజమే!"

"నిజమేనా? తప్పక నా మనవు చెల్లిస్తారుకదూ!"

"చెల్లిస్తాను!"

"అయితే వెంటనే నావెంట బయలుదేరిరండి!"

"నీ మనవు చెల్లించడానికి వెంటనే

# ★ దూతీ చాతుర్యం ★

నీవెంట బయలుదేరి రావక్కరలే దను కొన్నానే!"

అని నాగవర్మ ఒక చిరునవ్వునవ్వి, సాభి ప్రాయంగా ఆమెవైపు చూచాడు.

చతురిక మళ్లీ వల్లమాలిన సిగ్గుతో తల మునకలైపోయింది!

"మీ కొంటెమాటల కేమిగాని — పాపం తరళిక మీ కోసం ఎదురు తెన్నులు చూస్తూంది. వెంటనే బయలుదేరిరండి!"

"నాకోసమా? ధనగుప్తుని కోసమా!"

"అలాగనడం భావ్యమేనా? చిన్ననాటి చెలిమి అంతా ఒక్క తప్పిదంతో ఒక్క మారుగా ఎందుకు కొరగాని దైపోయిందా?"

"పోనీ ఇంతకాలానికి తప్పామెదే అని అంగీకరించావు! అదే పదివేలు!"

"నేనంగీకరించడం లేదు? ఆ తప్పామె వల్ల జరగలేదు!"

"మరి ఎవరివల్ల జరిగింది."

"తరళిక తల్లి బలవంతంవల్ల! ఆ తల్లి ధన లోభంవల్ల! మీ ఉపేక్షవల్ల!"

"కారణ మెవరైనా పొరబాటు పొరబాటేకదా!"

"ఒక్కమాట! వెలయాలు మగవాలు కాదుగదా! అంతమాత్రానికే ఇంతటి అలక వహించాలా?"

"మగవాలు కాకపోయినంత మాత్రాన చిన్ననాటి మనకోరాలన్నీ మంటగలిసి పోవలిసిందేనా?"

"ఏమీ మంటగలిసిపోలేదు! ఇంతటి సరసులై ఉండీన్నీ మీరు అంగనాహృదయం అణువంతైనా అవగాహన చేసుకొన్నారు కారు!"

నాగవర్మ కనుకొలకులలో కొంచెం క్రోధరక్తిమ పొడచూపింది. అయినా అత డది పైకి కనబడనీయలేదు.

"ఇంతటి సెరజాణవైనా పురుష హృదయం నీకేమీ బోధపడలే దన్నమాట!"

"అవునవును! పురుషులు పౌరుషప్రధానులు! అందులోను తమరు పాలవంటి సుక్షత్రియ వంశంలో అవతరించిన వీరవరేణ్యులు! దీనిలో మరి బోధపడడానికేమి ఉంది?"

"ఇంత తెలిసినదానవు మరి ఇక్కడ కెందుకు వచ్చినట్టు?"

"అంగనాహృదయ మాధుర్యం మీ కెరుక చేస్తే మీ హృదయం కొంచెమైనా కరగక పోతుందా! అని."

"ఇన్నాళ్లే కొహృదయమాధుర్యం సంపూర్ణంగా అవగతమయింది! నా హృదయం ఆర్ద్రమై తేనె వెల్లువలై ప్రవహించి పోతూంది!"

అని కొంచెం వ్యంగ్యంగా నవ్వాడు నాగవర్మ.

"పాపం! మీ మెప్పు పొందాలని వేయి విధాల వేణుగాన సాధన చేసింది తరళిక! పోనీ ఒక్కమారామె గానమాధుర్యం ఆస్వాదించడానికైనా విచ్చేయకూడదా?"

"ఇందాకటి నించీ ఆ గాన మాధుర్యమే ఆస్వాదిస్తున్నాను!"

"నా మాటలలో అంతటి గాన మాధుర్యమే ఉంటేనా?"

"ఉంటే?"

"మిమ్మల్నిపాటికి నా పైటకొంగు పసిడిగా ముడివేసుకొని వెంట తోడుకు పోలేకపోయానా?"

"లేకేమి? అయితే ఆ మాధుర్యానికి మూలకారణమేదో ఇంత సేపటి కవగాహన అయింది."

"అని హఠాత్తుగా లేచి ఆతడామె పెదవి ముద్దు పెట్టుకొన్నాడు. వెంటనే చతురిక లేచి కొంచెం దూరంగా వెళ్ళి నిలబడి, ఒక్క చిరునవ్వు నవ్వి ముక్కుమీద వేలు వేసుకొన్నది:

"చిన్ననాటి నించీ ప్రాణసమానంగా నమ్మిన చెలికత్తె నీ విధంగా మోసగించడం మీకు భావ్యమేనా?"

"ఎవరు మోసగించారో ఇప్పుడే తెలిసింది!" అన్నాడు నాగవర్మ నిశితంగా ఆమెకేసి చూసి.

"అవునవును! ఇప్పుడిప్పుడే నాకూ తెలిసింది."

అని చతురిక పకపకమని నవ్వింది.

నాగవర్మ ఒక్కమారుగా పరాజితుడై పోయినట్టుగా కొంచెం తలవంచు కొన్నాడు.

చతురిక మళ్ళీ వెటకారంగా అతనికేసి చూసింది:

"తప్పిదం మీ వల్లకూడా జరిగినప్పుడేదో కొంచెం అపరాధం జరిగిందని చెలికత్తె నీవిధంగా కించపరచడం మీకు భావ్యమేనా? ఎంతైనా మగవారు మహారాజులు."

"నాగవర్మ మళ్ళీ నిశితంగా ఆమె వైపు చూచాడు. అతనికి మళ్ళీ ధైర్యం వచ్చింది:

-"ఈ విద్యలో నాందీ ప్రస్తావన చేసింది మీ చెలికత్తే! ఆమెదే ఆ ఆచార్యపీఠం"

"అయితే ఇప్పుడిక మీ ఎక్కువేముంది కనక! దయచేసి వెంటనే నా వెంటరండి!" నా చనువు మన్నించండి!"

"చనువేమో మన్నిస్తానుగాని నీ వెంట రావడం మాత్రం జరిగే పనిగాదు!"

"అంతేనా;"

"అంతే!"

"తరళిక తల్లిచాటు పిల్ల! ఏదో మార్గాంతరం లేక ఆ విధంగా ముభ్యపడిపోయింది! పాపం ఆమెపై మీ కీవిధంగా పగసాధిం

(55-వ పేజీ చూడండి)

శ్రీ లీలా మహల్ లో

23-6-56 నుండి (విజయవాడ) రోజూ 3 ఆటలు

ఫిలిం సోనార్ లిమిటెడ్‌వారి

వేజెస్ ఆఫ్ ఫియర్

(THE WAGES OF FEAR)

★ నెత్తురు కూడు ★

(ఫ్రెంచి చిత్రం)

కేన్సు చలనచిత్రోత్సవంలో ప్రథమ బహుమతిపొందిన ఫ్రెంచి చిత్రం
ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, దిన - వార పత్రికలచేతను,
విశాలాంధ్రచేతను పొగడబడిన చిత్రం.
రక్తం ఉడుకెత్తించే దృశ్యాలు, భయంకరమైన సస్పెన్సుతో కూడిన చిత్రం.

* నవయుగ రిలీజ్ *

# దూతీ చాతుర్యం

నయానా భయానా నచ్చ చెప్పి చూచింది. చతురిక చేతకూడా కొంతవరకు చెప్పించింది. తరళిక మరి గత్యంతరం లేక మొట్టమొదట ధనగుప్తుని ఎదుట గజ్జె కట్టి నృత్యం చెయ్యడాని కంగీకరించింది. క్రమక్రమంగా వారిద్దరిమధ్యా కొంచెం దోస్తీకూడా పెరిగింది. అదే సమయంలో నాగవర్మ పద్మపురానికి తరలిపోవడం జరిగింది. అతడీ మధ్యనే తిరిగి ఉజ్జయినీ నగరానికి వచ్చేశాడు.

తరళికకు నాగవర్మ హృదయం కొంచెం తెలియకపోలేదు. అయినా తన అశక్తత, గాఢానురాగము అతనికి తెలియకపోవనీ, అందువల్ల ఆ స్వల్పవిషయం మన్నించక పోడనీ ఆమె నిశ్చయించింది. ఆపైన తరళిక కూడా అతని కనేక విధాలుగా నచ్చచెప్ప గలదనీ అందుచేత అతడు తప్పక వచ్చేయ గలడనీ ఆశించింది.

అలాగలాగ ఝాము రాత్రి గడిచిపోయింది. శయ్యాగృహంలో అగరుధూమ మాలిక లామె హృదయంలో చిత్రచిత్రమైన మధురస్వప్నా లల్లడం మొదలుపెట్టాయి. అయినా నాగవర్మ వచ్చే జాడకూడా కనిపించలేదు. పోనీ అంటే చతురిక కూడా తిరిగి రాలేదు.

తరళిక ఇక నిరీక్షించలేక విసిగి వేసారి భవంతి సింహద్వారంలో నిలబడింది. ఎంతసేపు నిలబడినా చివరికి చతురిక కూడా కనిపించలేదు.

క్రమంగా అర్ధరాత్రి అయింది. అంతలో కొంతదూరంలో ఆమె కెదురుగా చతురిక ప్రత్యక్షమైంది. అంతేగాని కనుచూపు మేరలో ఎక్కడా నాగవర్మదర్శనం కాలేదు!

అంతలో చతురిక లోపలికి వచ్చింది. వెంటనే తరళిక ఆమెతో కలిసి శయ్యాగారం లోనికివెళ్లి ఎంతో ఆత్రంగా ప్రశ్నించింది:

"ఏమే ఏమైనదే! ఆయన రాలేదేమి? ఇంతసేపాలస్యం అయిందేమి?"

ఇలాంటివే ఇంకా ఎన్నెన్నో ప్రశ్నలొక్కసారిగా కుప్పింది.

చతురిక నిశ్చలంగా ఆమెవైపు చూచి మెల్లిగా "వస్తామన్నారు." అని సమాధానం చెప్పింది.

"ఎప్పుడు?"

"ఎప్పుడో తిన్నగా చెప్పలేదు గాని మొత్తంమీద వస్తామని అన్నారు."

ఆ మాట విని తరళిక ఒక్క నిట్టూర్పు విడిచింది:

"ఇప్పుడెందుచేత రాలేదే!"

"ఎవరో ఆయన మనస్సు పూర్తిగా విరిచివేశారమ్మా!"

"ఎవరున్నారే అలా విరవడానికి?"

అని ఆమె చతురిక వైపొకమారు పరిశీలనగా చూచింది. ఆ క్షణంలో చతురిక వేష వైఖరిలో ఆమెకొక కొత్తవింత గోచరించింది. ఆ వింత చూచేసరికి తరళిక హృదయం భగ్గున మండింది. అయినా ఆ భావం తన హృదయాంతరాళంలోనే నిగ్రహించుకొని, ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టి వ్యంగ్య గర్భంగా ప్రశ్నించింది.

"చతురికా! నీవు నిజంగా నాగవర్మ భవంతికి వెళ్ళావా?"

"అదేమె! అలాగడుగుతున్నావు? ఇంతసేపటినుంచీ నేనక్కడనే ఉన్నానుగా!"

"ఏమోలే! నీ కంటిరెప్పల కాటుక పూర్తిగా చెరిగిపోయింది! పెదవులపై లత్తుక ఆనవాలైనా కనిపించడంలేదు. ఒళ్ళంతా పులకరించింది. కొత్తచీర కుచ్చిళ్ళన్నీ బాగా నలిగిపోయాయి. ఏదో దుర్వార్త విని వెంటనే సచేలస్నానం చెయ్యడానికక్కడికో వెళ్లి ఉంటావు! అంతే! సందేహమేమీ లేదు. నీవక్కడికి వెళ్లనేలేదు."

చతురిక ఆ మాటలు విని నిలువునా వణికిపోయింది. ఒక్కసారి తన ఒళ్లంతా పరిశీలించి చూచుకొన్నది. ఆమె చెప్పినవన్నీ నిజమే అని గ్రహించింది. ఎంతో సిగ్గుపడింది. అయినా పైపైకంతో గుంభనగా సమాధానం ఇచ్చింది:

"ఇంతా శ్రమపడి, చిమ్మచీకటిలో పడి నేనక్కడికి వెడితే వెళ్లనేలేదంటావేమే!"

"లేదు! లేదు! ముమ్మాటికీ నీవానీచుడు, ఆ కఠినుడు నాగవర్మ భవంతికి పోనేలేదు! స్నానం చెయ్యడానికే వెళ్లావు! ముమ్మాటికీ అంతే! ఫో! నా ఎదుట నిలబడకు! ఫో!"

అని తరళిక రెండు చేతులతోను కళ్లు కప్పుకొని అదేపనిగా వెక్కివెక్కి ఏడ్చింది. తరవాత తలపైకెత్తి "నమ్మి ప్రాణం ఇచ్చినందు కెంతటిస్వామిద్రోహం చేశావే!" అన్నది. కాని ఆమెకెదురుగా మరి చతురిక కనబడలేదు!

ఆమె అంతకు పూర్వమే అక్కడినించి పారిపోయింది! ★

## కామన్వెల్తు పుట్టు పూర్వోత్తరాలు

(12 వ పేజీ తరువాయి)

వరకూ ఉన్న భారతీయ ప్రతినిధుల్ని రద్దు చేశాడు. భారతీయులపట్ల తమ విధానం తమ ఆంతరంగిక విషయమనీ, అందులో జోక్యం చేసుకోడానికి ఐక్యరాజ్య సమితికి గాని, మరేదేశానికి గాని హక్కు లేదని డా॥ మలాన్ వాదించాడు. ఆనాటినుంచీ భారత, దక్షిణాఫ్రికా దేశాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. దక్షిణాఫ్రికాకు జాతుల సమానత్వాన్ని గూర్చి ఐక్యరాజ్య సమితి గాని, కామన్వెల్తు గాని ఇంతవరకూ నచ్చ చెప్పలేక పోయాయి.

ఇక పాకిస్తాన్. భారతదేశం విభజించబడిన నాటినుంచీ పాకిస్తాన్ భారత యూనియన్ పట్ల అకారణ శత్రుత్వం ప్రదర్శిస్తోంది. ఇస్లాంమత ప్రాతిపదికపై స్థాపించబడిన పాకిస్తాన్ మతాతీత రాజ్యమైన భారత దేశాన్ని శత్రువుగా పరిగణిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన తన ప్రజలను ఏదో విధంగా [illegible] పెట్టి తన అసమర్థతను సహించి ఉండేట్టు చేయడానికై, వారి దృష్టిని భారతదేశం మీదికి మరల్చి, ఎన్నటికైనా భారతదేశం నుండి తమకు ముప్పు తప్పదని ప్రచారం చేస్తోంది. కాశ్మీర్ పై దురాక్రమణ ప్రారంభించి భారత దేశమే దురాక్రమణ చేసిందని గగ్గోలు లేవదీసింది. అంతర్జాతీయ రాజకీయాలలో కూడా అనేక సందర్భాలలో భారత దేశానికి వ్యతిరేకమైన పంథా అవలంబించి అమెరికన్ సహాయంకోసం గాను [illegible] కూటాలలో చేరింది. ఈ రీతిగా దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ల వైఖరి కామన్వెల్తు [illegible]యాలకే భంగకరంగా పరిణమించింది. ఇది చాలా శోచనీయమైన విషయం. ★

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు. 17

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.